# నిబద్ధతతో చదువుకొని అభివృద్ధి చెందాలి : జిల్లా ఎస్పి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఫ్రెషర్స్‌డే సందర్భంగా జిల్లా ఎస్పీ కెప్రతాప్ శివకిషోర్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. విద్యా విధానంలో ఎంతో నిబద్ధతతో చదువుకొని ఇంజనీరింగ్ లో జాయిన్ అవుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా శుభాకాంక్షలు తెలియచేశారు.ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో ఏలూరు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏలూరు అంటేనే సిఆర్ఆర్‌రెడ్డి కాలేజీ అని ఒక ప్రత్యేకతను సంతరించుకుందని, ఒక వ్యక్తి ఈ కాలేజీ సిఆర్ రెడ్డి కాలేజీ అనే ఒక వృక్షాన్ని స్థాపించడం వలన అది మహా వృక్షంగా ఎదిగి ఏలూరు అనగానే ఈఈ కాలేజీ పేరుగుర్తుకు వచ్చేవిధంగా మారింద న్నారు.విద్యార్థిని విద్యార్థులు వారు వారి ఆశయ సాధన కొరకు కన్న తల్లిదండ్రుల కోరికల మేరకు చదువు పట్ల శ్రద్ధను వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.కాలేజీలో జాయిన్ అయిన ప్రతి ఒక్కరు టీచర్స్ దగ్గర ఎక్కువ విద్యను నేర్చుకోవాలని సూచించారు.కష్టపడి చదివితే ప్రపంచము లో గొప్పగా ఎదగడానికి అవకాశాలు ఉన్నట్లు వివరించారు.సోషల్ మీడియాని వినియోగించుకొని గొప్ప విజ్ఞానాన్ని సమపాదించుకోవాలని, ప్రతి ఒక్కరూ మంచిని నేర్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం ప్రిన్సిపాల్ అధ్యాపకులు ,విద్యార్థిని, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గడువు లోపుగా అర్జీలు పరిష్కరించాలి

మొదటిపేజి తరువాయి

అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు.

**అందిన దరఖాస్తులలో కొన్ని** –కాళ్ళ మండలం బొండాడ పేటకు చెందిన అరిటాకుల లక్ష్మి అర్జీని సమర్పిస్తూ, తనకు ఇద్దరు కుమారులని పెద్ద కుమారుడు భోగరాజు తన భార్య మాట విని నా ఇంటిని కోడలు పేరున బలవంతంగా సంతకాలు పెట్టించుకుని రాయించుకొని ఇంటి నుండి గెంటేశాడని, తనకు ఎటువంటి ఆధారం లేదని తన కొడుకుపై చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని కోరారు.పోడూరు మండలం వద్దిపర్రు శివారు చింతలగరువుకు చెందిన తానేటి శ్రీనివాసరావు అర్జీని సమర్పిస్తూ, తాను వికలాంగు పెన్షన్ పై ఆధారపడి జీవిస్తున్నానని, అనారోగ్యం దృష్ట్యా జీవనం దుర్భరంగా ఉందని తనకు వికలాంగ పెన్షన్ 15 వేల రూపాయలు పించెను మంజూరు చేయాలని కోరారు. పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామానికి చెందిన కోరాడ గణేష్ నాగ శివకుమార్ అర్జీని సమర్పిస్తూ తనకు చెవులు పనిచేయడం లేదని సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేస్తే పొరపాటుగా వెన్నెముక అని సదరం సర్టిఫికెట్ ఇచ్చారని దానిని రద్దు చేయాలని కోరారు.భీమవరం 17వ వార్డుకు చెందిన గాడి సూర్యకుమారి తన భర్త 2013లో చనిపోయారని ఇప్పటివరకు వితంతు పింఛను మంజూరు కాలేదని దయచేసి వితంతు పైన్షన్ మంజూరు కొరకు అర్జీ సమర్పించారు. పెనుగొండకు చెందిన శ్రీకాకుళం శక్తిరాజు తాను వికలాంగుడిని, అవయవాలు సక్రమంగా పనిచేయడం లేదని, దయచేసి నాకు వికలాంగ పింఛన్, త్రీ వీలర్ సైకిల్ ఇప్పించాలని కోరారు.అనంతరం జిల్లాలో వాట్సాప్ గవర్నెన్స్ అమలు తీరుపై అధికారులతో సమీక్షించారు. సచివాలయ స్థాయిలో వాట్సాప్ గవర్నెన్స్ ఏ విధంగా అమలవుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 26 శాఖలకు సంబంధించి 530 సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. వాట్సప్ గవర్నెన్స్ సేవలు వినియోగంపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో వయోవృద్ధుల ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్‌లోని యాప్‌లతో కుస్తీ మాకొద్దు

మొదటిపేజి తరువాయి

తాము కాంట్రాక్టు ఉద్యోగుల మని స్మార్ట్ ఫోన్స్ తీసుకో వడానికి నిరాకరించారు.ఇక చేసేది లేక, నిరసనగా నినాదాలు చేసినమూడు మండలాలకు చెందిన సుమారు వంద మంది అంగన్వాడీ కార్యకర్తలు స్మార్ట్ ఫోన్స్‌ని పెద్దకవర్లలో చుట్టి, ఐసిడిఎస్ కార్యాలయం లోని ఒక గదిలోఉంచి, వెనుదిరిగారు.ఈ కార్యక్రమం ఉంటుందని మూడు రోజులు క్రితంఅధికారులకు వినతి పత్రం ఇచ్చినా, ఈ రోజు ఇక్కడ అధికారులు లేకపోవడం దారుణమని అంగన్వాడీ సంఘ ప్రతినిధులు వాపోయారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు





**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** తాడేపల్లి గూడెం జనసేన పార్టీ కార్యాలయంలో నేడు కేంద్రం ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ జనసైనికులు ఏర్పాటుచేసిన భారీ కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పేద మహిళలకు వస్త్ర దానం అందించారు. 20 సంవత్సరాల పైబడి శ్రీనివాస్ వర్మతో బొలిశెట్టికి ఉన్న అనుబంధాన్ని మరించుకున్నారు.

నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఉన్న ప్రాముఖ్యతను శ్రీనివాస్ వర్మ ఇస్తున్న ప్రాధాన్యతను నెమరు వేసుకున్నారు. కూటమి నాయకుల పలు దేవాలయాల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్ల బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, బొలిశెట్టి రాజేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయ శంకుస్థాపనలో పాల్గొన్న శాసనసభ్యులు బొలిశెట్టి



**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం ఆకు తీగపాడు గ్రామంలో శ్రీ పార్వతీ సోమేశ్వర స్వామివారి దేవాలయం శంకుస్థాపన మహూ త్సవములో శాసన సభ్యులు పాల్గొన్నారు. తొలుత అక్కడ జరిగిన పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్న శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలను సవాళ్లను ప్రజలకు వివరించారు. హిందూ దేవాలయాల పరిరక్షణపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని, గత పాలకులు హిందువులపై వివక్షత చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచి కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మదునూరు శ్రీమంతులుకు ధన్యవాదాలు



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం ముదునూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ గ్రామ అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలను ముదునూరు శ్రీమంతులుగా అభివర్ణించారు. డబ్బులు ఉంటే ధనవం తులు కాదు దానం చేసే వారే నిజమైన ధనవంతుల వుతారని వారు మాత్రమే శ్రీమంతులవుతారని కొనియా డారు. ముదునూరు గ్రామం చిన్నదైనప్పటికిని సర్పంచి డిఇలా చొరవతో పిహెచ్సి,ఆర్.బికెలను ప్రారంభోత్సవం చేసే విధంగా తీర్చిదిద్దిన గ్రామ ప్రజల్ని అభినందించారు. సర్పంచ్ తన సొంత డబ్బులతో ఎప్పటినుండో ఆపరిష్కృతంగా ఉన్న సమస్యలను సాధించుకుంటున్నారని అభినందించారు. 15 ఫైనాన్స్ నిధులు, ఎనర్జీయస్ నిధులు వినియోగించి గ్రామ అభివృద్ధికి రహదారులకు వినియోగిస్తామని డిఈ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అప్పుల పాలు అయిపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లకు అందరి ఆశీస్సులు ఉండాలని ప్రజలను ఆశీర్వదించమని అన్నారు. ఇదే రీతిగా మరో 15 సంవత్సరాలు పాటు కూటమికనసాగితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.

## అర్జీలు పరిష్కార తీరు పారదర్శకంగా ఉండాలి

మొదటిపేజి తరువాయి

పొందుతూ తనభర్తమరణించారని, కావున నాజీవనా ధారానికి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. లింగపాలెం మండలం అయ్యప్పరాజు గూడెం చెందిన పి.వీరవెంకయ్య అర్జీనిస్తూ తనపేరుపై ఉన్న భూమిని ఆన్లైన్ చేయాలని కోరారు. ఉంగుటూరు మండలం ఎర్రమిల్లిపాడుకు చెందిన ఎల్. శ్రీనివాసరావుఅర్జీనిస్తూ తన వ్యవసాయభూమికి ఫార్–1బి వచ్చిందని అయితే అడంగళ్ కాపీనికూడా ఇప్పించాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెంకు చెందిన పి.నాగరాజు అర్జీనిస్తూ తన భూమిని సర్వేచేయించాలని కోరారు.

## కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు పలువురి శుభాకాంక్షలు

మొదటిపేజి తరువాయి

జిల్లా ఎస్పీఅద్నాన్ నయీం అస్మి, భీమవరం డిఎస్పీ ఆర్.జయ సూర్య, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, పలువురు సిఏలు, ఎస్సైలు, జిల్లా స్థాయిఅధికారులు,పలు నియోజక వర్గాల బిజెపి, టిడిపి, జనసేన ఇన్చార్జిలు తరలివచ్చి కేంద్ర మంత్రికి శు భాకాంక్షలు తెలిపారు.అంతకు ముందు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పుట్టినరోజు సందర్భంగా కేఎస్‌రాజు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ప్రారంభించగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానంచేసి శ్రీనివాస వర్మపైన తమ అభిమానాన్ని చాటుకు న్నారు.భారీగాప్రజలు తరలి వచ్చి కంటిపరీక్షలు, వైద్యసేవలు పొందినట్లు బిజెపిజిల్లా అధ్యక్షురాలుఅయినంపూడి శ్రీదేవి తెలిపారు.

## యూరియాతో సహా ఎరువుల కొరత సమస్య పరిష్కరించాలి

మొదటిపేజి తరువాయి

పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. అదే విధంగా రైతు భరోసా 2024 నుంచి రెండు విడతలుగా రూ.20 వేలు చొప్పున రూ.40 వేలు ఇవ్వవలసి ఉండగా కూటమి ప్రభుత్వం రూ.7వేలు మాత్రమే వేసి రైతులను మోసం చేసిందని దూలం నాగేశ్వరరావు ఆరోపించారు. జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి మధు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రైతుల సంక్షేమానికి ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అనేక పథకాలు అమలు చేశారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో కలిపి కూడా అతి తక్కువగా విడుదల చేయడం రైతులను మోసగించడమే అన్నారు.నాడు చంద్రబాబు వ్యవసాయం దండగ అని, ఉచిత విద్యుత్తు పై కూడా హేళనగా మాట్లాడారని, కానీ జగన్ ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా భావించి రైతుల సంక్షేమానికి కృషి చేసిందని మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## ఆక్సిజన్ సిలిండర్ లేకపోతే బ్రతకలేను - పెన్షన్ ఇచ్చి ఆదుకోండి

మొదటిపేజి తరువాయి

అనే మహిళ సోమవారం ఆటోలో ఆక్సిజన్ సిలిండర్ పెట్టుకుని వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చింది. భర్త లేక, తల్లిదండ్రులపై ఆధారపడి జీవిస్తున్నానని, ఎక్కడికి వెళ్లాలన్న ఆక్సిజన్ సిలిండర్ కూడా ఉండాలని ఆమె తెలిపింది. ఆటో దగ్గరికి ఆర్డీవో దాసి రాజు వచ్చి ఆమెతో మాట్లాడి వినతి పత్రం స్వీకరించారు. జిల్లా ఉన్నతాధికారులకు పరిస్థితి వివరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

– ఆర్‌డిఓకు 53 వినతులు – సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డివిజన్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 53 మంది దగ్గర నుండి వినతి పత్రాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి అధికారులపై నమ్మకంతో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు వస్తున్నారని,ఆ కాలంలో వారి సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని ఆర్డీవో అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలరాజుపై ఆరోపణ చేసే ముందు అభివృద్ధి చూడండి : ఆర్యవైశ్యులు




**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పై అవినీతి ఆరోపణలను ప్రసారం చేస్తున్న మీడియా ఛానళ్లకు రాజకీయ నాయకులకు ఎమ్మెల్యే బాలరాజు చేసిన అభివృద్ధి కనబడటం లేదా అంటూ జీలుగుమిల్లి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ప్రశ్నించారు. జీలుగుమిల్లిలోని గడ్డ మణుగు రవికుమార్ కాంప్లెక్స్‌లో జీలుగుమిల్లి వర్తక వ్యాపారులు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఒక పత్రిక ఒక తప్పుడు కథనాన్ని ప్రచారం చేస్తే అది వాస్తవం ఎట్లా అవుతుందని ప్రశ్నించారు. ఆ తప్పుడు కథనం గురించి ఏమి జరిగింది అని తెలుసుకునేందుకు ఇద్దరు సీనియర్ నాయకులు ఫోన్ లో మాట్లాడుకున్న విషయాలను వక్రీకరించడం దురదృష్టకరమని అన్నారు. ఆ కథనంలో ప్రసారం చేసిన సంభాషణ అంతా కేవలం కల్పితమని ఆరోపించారు. జనసేన పార్టీ తరపున పోలవరం శాసనసభ్యులుగా ఎన్నికైన చిర్రి బాలరాజు నిరంతరం ప్రజల వద్దకు వెళ్లి వారి సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే ఆయనపై అవినీతి ఆరోపణల మరకలు అంటించాలని కొందరు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. ఎమ్మెల్యేగా చిర్రి బాలరాజు గెలుపొందిన నాటినుండి నియోజకవర్గంలో సంక్షేమం అందించడంలోనూ అభివృద్ధిలోను గిరిజనులు గిరిజనేతరుల అందరిని సమన్యాయంతో పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. అటువంటి మంచి వ్యక్తి శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు జీలుగుమిల్లిలోని ఆర్యవైశ్యులంతా అండగా ఉంటామని ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు నాయకత్వం వర్ధిల్లాలి, గడ్డమణుగు రవికుమార్ నాయకత్వం వర్ధిల్లాలి, కరాటం రాంబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కక్కిరాల అప్పారావు, కక్కిరాల ఉపేంద్ర, కక్కిరాల రాము,కక్కిరాల శ్రీనివాస్, కక్కిరాల చక్రధర్ రావు, కక్కిరాల రవి, రేపాక సుబ్బారావు, కొనకళ్ళ వెంకటేశ్వరరావు, కక్కిరాల సతీష్, కేసర్ల ప్రసాద్ తదితర నాయకులు వర్తక వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎస్.టి కాలనీ వాసులకు దుప్పట్లు పంపిణీ



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్త నవరసపురం యస్ టీ కాలనీవాసులకు సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పుట్టినరోజు సందర్భంగా కాలనీలో కేకు కట్ చేయించి, అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మెరుగుమువ్వల దిలీప్ నాగ భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి నడిపూడి పెద్దిరాజు హాజరయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిలు బాల వెంకటేశులు,పొత్తూరి ప్రసాద్ రాజు, త్రిమూర్తులు, కర్ర సాయి కృష్ణ, పొన్నమండ శ్రీను, కడలి సూర్య నారాయణ, సుబ్బా రాజు, ధర్మ,యర్రం శెట్టి నరసింహా రావు, కుమార్ స్వామి,ఇంజమూరు సురేష్, కంగటాలి విష్ణుమూర్తి,కొల్లా లోకేష్,కోపల్లి మాణిక్యాలు,తిరుమణి ఏడుకొండలు,తిరుమన సోమరాజు,ఇవ్వ విజయ్ కృష్ణ,పెరిమాల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వర్మ జన్మదిన వేడుకలు నిర్వహించిన బిజెపి నాయకులు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సోమవారం ఉదయం స్థానిక వీకర్స్ కాలనీలోని గాయత్రీ మాత ఆలయంలో శ్రీనివాస వర్మ వెంకటేశ్వరి దంపతుల పేరిట ప్రత్యేక పూజాధికాలు నిర్వహించారు. అనంతరం భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో (పెద్ద శివాలయం) అభిషేకం అర్చన జరిపారు. స్థానిక కిరాణావర్తక సంఘ భవనంలో శ్రీనివాస్ వర్మ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ బిజెపి సీనియర్ కార్యకర్త జల్లేపల్లి వెంకటకృష్ణారావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయినం బాలకృష్ణ, కోకన్వీనర్ రామగాని సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిట్యాల రాంబాబు, గరగ ప్రసాద్, కార్యదర్శి తుమరాడ చిన్న, కసిరెడ్డి నాగ దుర్గ, పోతిరెడ్డి రాజారావు, సామినేని వెంకట రంగారావు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, గోక మహాలక్ష్మి, సన్నిధి లక్ష్మీ దుర్గ,కళ్యాణి,ఓబీసీ మార్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి నరసింహమూర్తి, కంచర్ల రాజా,కొత్తల రాము తదితరులు పాల్గొన్నారు. పడాల జీవన సంధ్యా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# హిందూ ధర్మ రక్షణయే దేశానికి రక్షణ



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** హిందూ ధర్మ రక్షణ దేశానికి రక్షణ అని చాటి చెప్పే లాగా వాడ వాడల్లోనూ హిందూ ధర్మము విశిష్టత దేవాలయాల ఆవశ్యకత గురించి అవగాహన చేయడం రాబోయే రాఖీ పౌర్ణమి సందర్భంగా హిందువుల మధ్య ఆత్మీయ అనుబంధాలను పెంచడం హిందూ ధర్మ రక్షణయే దేశానికి రక్షణ అని చాటి చెప్పే లాగా రక్షాబంధన్ ఉత్సవాలు జరగాలని జిల్లా సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్ తిప్పా బొట్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. జీలుగుమిల్లి శ్రీ అభి ఆంజనేయ స్వామి ఆలయం నందు సమరసత సేవా ఫౌండేషన్ మండల సమావేశం ఎస్ఎస్ఎఫ్ సహ కన్వీనర్ తెల్లం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా రామకృష్ణ విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కృష్ణమోహన్, గుడ్ల రాంబాబు, రేపాక గోపాలం, ఉకా సూర్య చంద్రరావు,బొంతు రామకృష్ణ,కోలా లక్ష్మణ్, శ్రీనివాస్ గాంధీ, తెల్లం సింగరాజు,ధర్మ ప్రచారక్ మంగళగిరి సతీష్ వేదుల జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య వార్తకు స్పందన



**కొయ్యలగూడెం రూరల్ మేజర్ న్యూస్** ప్రచురించిన 'ఎండిన వృక్షాలతో పొంచిన ప్రమాదం' అనే వార్త ఆదివారం ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. వార్తకు స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ప్రదేశాన్ని సందర్శించి ఎండిన వృక్షాన్ని సోమవారం తొలగించి నూతన విద్యుత్ లైన్లను పునరుద్ధరించారు. సమస్యను త్వరగతిన పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులను ప్రజలు అభినందించారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సూర్య పేపర్ ముందుంటుందని అన్నారు. కృషి చేసిన పాత్రికేయుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రూ.2 లక్షల బీమా చెక్కు అందజేత



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** మండలంలోని పాత పుచిరాల గ్రామానికి చెందిన సోడే కామేశ్వరి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా పాలసీ ని మృతురాలు పొంది ఉండటంతో నామిని అయిన ఆమె భర్త సోడే రాజులు కు సోమవారం బ్యాంక్ మేనేజర్ కె.వి మదన్మోహన్ 2 లక్షల రూపాయల చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మిత్రా వలపర్ల సుజాత, సోడే సుధాకర్,వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన తాగునీటిని అందించేందుకు కృషి





**– ఉచిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్ న్యూస్:** గ్రామాల్లో సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరంలో సోమవారం ఉచిత మంచినీటి పథకం (వాటర్‌ప్లాంట్)ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. జలజీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా కృషి చేస్తున్నామని,గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వాటర్ ప్లాంట్‌ను నిర్మించిన దాతలు గంధం వెంకట స్వామి నాయుడు,లక్ష్మి సోమ సుందరం, కుమారుడు నాగబాబులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. అనంతరం మొక్కలను నాటారు.

కార్యక్రమంలో వీరవాసరం కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం,ఇరగవరం గ్రామం మల్లుల సూర్యనారాయణ కుమారుడు మల్లుల రామకృష్ణ యర్రాయి చెరువు నుండి ఇరగవరం వస్తుండగా మార్గమధ్యలో పాస్‌పోర్టు పడిపోయినది. కావున ఎవరికైనా దొరికితే 91008 73991 నెంబర్‌కి తెలియ చేయవలసినదిగా కోరుచున్నాము.

# అభివృద్ధి - సంక్షేమంలో పోటీ పడాలి

**- పనులు పరిశీలించిన**
**మంత్రి నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో గత వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులపై ఆపార్టీ నాయకులు దృష్టిపెట్టలేదని కేవలం రౌడీయిజం ,గుండా యిజం,బెట్టింగ్,సెటిల్మెంట్లనే ప్రోత్సహించా రని ఎవరైనా అడ్డుకుంటే బ్లేడు బ్యాచ్,గంజాయి బ్యాచ్ లతో దాడులకు దిగారని రాష్ట్ర జలవనరుల అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పాలకొల్లు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ముస్లిం షాది ఖానా, సమతా మహిళా సంఘ భవనం,టిడ్కో ప్రాంతంలో వంతెన,బస్ షెల్టర్,మూడోవార్డులోకమ్యూనిటీ హాలు, బ్రాడీపేటలోతూర్పుకాపుల కళ్యాణ మండపంలను పరిశీలించి చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమంలో పోటీ పడలే గాని ఇటువంటి కక్షలు, వేధింపులు, అరాచకాలకు పాల్పడకూడదు అన్నారు.

ముఖ్యంగా రాజకీయ ముసుగులో యువత జీవితాలను నాశనం చేసే క్రికెట్ బెట్టింగులను ప్రోత్సహించిన చరిత్ర ఉందన్నారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులపై దృష్టి చారించి జరిగేలా ఆలోచన చేయడం తప్ప తనకు మరొకటి లేదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారథి, రాష్ట్ర సెక్రెటరీ బాబు పాలకొల్లు పట్టణ అధ్యక్షులు జివి మహమ్మద్ జానీ దనాన సూర్య ప్రకాష్ పొట్నూరు శ్రీనివాస్ మీసాల రాము కొల్లు పవన్ కుమార్ బందెల భాస్కరరావు బేరం శ్రీరామ చంద్రమూర్తి క్రొవ్విడి రామలింగేశ్వరరావు మండల బాబి గంధం వెంకట సుబ్బారావు జనసేన నాయకులు సిడగం సూరి తులా రామ లింగేశ్వరరావు హెూతాహరి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి వర్మ పుట్టినరోజు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జన్మదిన వేడుకలు భాగంగా భారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ అధ్యక్షులు కొల్లి కొండా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు ,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉన్నమట్ల కపర్ధి రావూరి సుధా,పట్టణ ప్రధాన కార్యదర్శులు మల్లవోలు సురేష్,చెరుకూరి శ్రీనివాసరావు ,జిల్లా యువ మోర్చా జనరల్ సెక్రెటరీ గవర పవన్ నాయుడు, పుల్లాఖండం కీర్తి చంద్ర రాయుడు, డిఆర్‌యు సి సి సభ్యులు జక్కంపూడి కుమార్,కె.వి కృష్ణ వర్మ ,నాలం బాబి,వేరుకొండ దుర్గాప్రసాద్, బైల శ్రీధర్, ఉమా శ్రీనివాస్,బేతిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి ,పసుపులేటి నందబాబు,అవేన్ జైన్, కోరాడ సూరిబాబు ,బెల్లంకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** రాజ్యాంగంలో ఆదివాసీలకు కల్పించబడిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఏ యస్ పీ మండల అధ్యక్షులు సోడే సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చిన్న బుర్రతోగు గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో బాగంగా ఏ ఎస్పీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ఆదివాసీల రిజర్వేషన్ల అమలుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలన్నారు.ఆదివాసీ హక్కులు,చట్టాల ద్వారా ఆదివాసీల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ నెల 9 న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ప్రతీ ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ వి యస్ పి అధ్యక్షులు పొట్ల మోహన్ దొర, ఏయస్పీ కార్యదర్శి ఊకె ముత్యా ల రావు , పీసా కమిటీ కార్యదర్శి కాకా విజయ్,మాజీ సర్పంచ్ మడకం సుబ్బారావు ,సునీత తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో నిలబడాలి

**- బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్**



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండలంలోని బయ్యనగూడెం గ్రామంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలరింగ్ శిక్షణ కేంద్రం వద్ద శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ ను బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబాన్ని నడిపేందుకు మగవారితో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన 33శాతం వాటాలో మహిళలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తపన. ఫౌండేషన్ సంస్థ ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఏఎంసీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు జనసేన సీనియర్ నాయకులు మద్దు తేజ మత్తు బాల నాగేశ్వరరావు ఎస్.ఆర్.పి సుభద్ర దేవి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోలిశెట్టి వాసు భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిటికెన రమేష్ సుంకర ప్రసాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆర్‌బిటి ఏసుబాబు కోన రామకృష్ణ చిన్నంశెట్టి నాని కటిక రాధాకృష్ణ బలం నరేష్ చిరపూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య కవచం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.సుందరమ్మ**



**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య కవచంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి సుందరమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాలు ముదినేపల్లి మండలం అల్లూరు-2 అంగనవాడిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు హక్కు , బిడ్డ భవిష్యత్తులో ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు వ్యాధి నిరోధక శక్తివంతంగా ఉంటుందన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడంతో తల్లికి శారీరకంగా,మానసికంగా రక్షణ లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అంగనవాడి టీచర్లు సిహెచ్ భాగ్యలక్ష్మి,నాంచారమ్మ,ఏఎన్ఎంబి కృప సంతోషి బాయి , ఎంఎల్‌హెచ్‌వి సహేమాబేగం,ఆశాలు స్వాతి ,సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 11 మంది చిన్నారులకు ఆధార్ నమోదు ప్రక్రియ

**- ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా**
**న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూఢిల్లీ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సాతి కమిటీని ఏర్పాటు చేసి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఆధార్ లేని అనాధ బాలలను 27 మందిని గుర్తించి,వారికి ఆధార్ నమోదు ప్రక్రియ నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుర్తించిన 27 మంది బాలలలో 16 మంది బాలలకు ఇంతకుముందు ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తయిందని, హనుమాన్ జంక్షన్‌లోని ఆశాజ్యోతి ఆధ్వర్యంలో ఆశ్రయం పొందుతున్న 11 మంది విభిన్న ప్రతిభావంతులకు సోమవారం సత్రంపాడు పంచాయతీలోని ఆధార్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు ఈ 11 మందికి ఆధార్ నమోదు ప్రక్రియ ఈ రోజు జరుగుతుందని తెలియజేశారు. గుర్తింపు కార్డు లేని అనాధ బాలల సమాచారం ఉన్న ప్రజలు దగ్గరలోని న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిపిఓ సూర్య చక్రవేణి, ఆశాజ్యోతి విభిన్న ప్రతిభావంతుల ఆశ్రమం మేనేజర్ మాధవిలత సి.డబ్ల్యూ.సి ఇన్చార్జి చైర్మన్ పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించడం లేదు

**- మాజీ మంత్రి చెరుకువాడ,ముదునూరి,**
**ఎమ్మెల్సీ కవురు,ఎంపిపి ఫిర్యాదు**



**యలమంచిలి,మేజర్ న్యూస్ :** యలమంచిలి మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు ఎటువంటి సమాచారం తెలియజేయకుండా ప్రోటోకాల్ పాటించడం లేదనియలమంచిలి ఎంపీఇనుకొండ ధనలక్ష్మి సోమవారం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎంపీపీ అయిన తనకు గాని వైసిపి ఎంపీటీసీలు, సర్పంచులకు సంబంధిత అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్,నర్సాపురం పార్లమెంటు ఇన్‌చార్జ్ గూడూరి ఉమాబాల, పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు, యలమంచిలి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు, నాయకులు చినిమిల్లి వెంకట రాయుడు, పివి ఎల్ నరసింహారావు యద్ద తాతాజీ,ఇను కొండ రవికుమార్ రవికుమార్, యలమంచిలి మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు కవురు గోపి తదితరులు న్నారు.

# ఏలూరు,కోనసీమ జిల్లాల్లో 67 పాఠశాలల ఎంపిక

**– ఎంపీ పుట్టా మహేష్‌కు తెలిపిన కేంద్ర మంత్రి జయంత్ చౌదరి**



**దిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** పీఎం శ్రీ పథకం కింద ఏపీలో 935 పాఠశాలలు ఎంపిక చేయగా, ఏలూరు జిల్లాలో 37,కోనసీమ జిల్లాలో 28 పాఠశాలలు ఎంపికైనట్లు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. ప్రధాన మంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) పథకం అమలుపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సోమవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పీఎం శ్రీ పథకాన్ని కేంద్ర మంత్రి మండలి 2022 సెప్టెంబర్ 7న ఆమోదించిందని,ఈ పథకం అమలు నిమిత్తం ఆంధ్రప్రదే రూ.354.85 కోట్లకు ఆమోదం లభించిందని,ఏడాది ఏలూరు జిల్లాకు రూ.34.65 కోట్లు మంజూరు చేయగా,రూ.6.90కోట్లువిడుదల కాగా,రూ.5.85 కోట్లు వినియోగించారని, కోనసీమ జిల్లాకు రూ.26.09 కోట్లు మంజూరు కాగా,రూ.5.43 కోట్లు విడుదల చేయగా, రూ.5.27 కోట్లు వినియోగించారని కేంద్ర మంత్రి బదులిచ్చారు.

**– కాంట్రాక్ట్ కార్మికుల కోర్టు కేసులు పరిష్కారానికి చర్యలు** –కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి కోర్టు కేసులు సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి శోభ కరండ్లాజే సోమవారం లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య,వాటికి సంబంధించిన వివరాలు కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని,వేతనాలు, ఉద్యోగ భద్రత,సామాజిక భద్రతా ప్రయోజనాలు, బకాయిలు చెల్లించకపోవడం, అన్యాయంగా ఉద్యోగాల నుండి తొలగింపు, సేవల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై ఈ కేసులు దాఖలయ్యాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.ఈ కేసుల సత్వర పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సెంట్రల్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ మెషినరీ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, చీఫ్ లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో పనిచేస్తూ, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్లు ప్రాంతీయ లేబర్ కమిషనర్లతో కూడి కేంద్ర రంగంలో కార్మిక చట్టాల అమలును పర్యవేక్షించేస్తోందని,ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

# గిరిజన మహిళల జీవనోపాధికి ఊతం

**– త్వరలో వెదురు కర్రలతో బొమ్మలు తయారుచేయడంపై శిక్షణ**



**ఏలూరు,మేజర్ న్యూస్:** గిరిజన స్వయం సహాయక సంఘ మహిళలకు జీవనోపాధులు మెరుగుపర్చేందుకు త్వరలో శిక్షణా కార్యక్రమం నిర్వహించదలచినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కొంతమంది గిరిజన మహిళలు వెదురు కర్రలతో తయారుచేసిన ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పరిశీలించారు.

బుట్టాయిగూడెం మండలం పులిరామన్న గూడెం కోటరామచంద్రాపురం గ్రామాల నందు వున్న వెదురు కర్రలతో బొమ్మలు తయారు చేసే హస్త కళాకారులకు పులిరామన్న గూడెంలో శిక్షణ పారంభించదలచినట్లు తెలిపారు.ఈ విషయంపై సంబంధిత గిరిజన మహిళలతో జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వారు మాట్లాడారు.వెదురు ఉత్పత్తులను తయారుచేసే గిరిజన మహిళలకు 45 రోజులపాటు శిక్షణ అందించి అవసరమైన రుణాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు తదితరులు ఉన్నారు.

## ఎం నాగులపల్లి నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ఎమ్మార్పీఎస్ జాతీయ సర్కిల్‌కి అనుగుణంగా కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర నాయకులు కాశీ తెలిపారు.

మండలంలోని ఎం నాగులపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా చవటపల్లి రాంబాబు,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పల్లెటి కాశీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొలుకులూరి రాజేంద్ర,కోశాధికారి అయినపర్తి చంటిబాబు,ఉపాధ్యక్షులు చిలకా వెంకట్రావు, ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులను సోమవారం ఉదయం ఎం నాగులపల్లిలో ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమానికి మండల బిజెపి అధ్యక్షులు చిలకా వీరాస్వామి, రాష్ట్ర నాయకులు కాశీ,కృష్ణ మాదిగ, తనగాల శేఖర్ మాదిగ,జిల్లా నాయకులు కొత్తపెల్లి చంద్రమౌళి, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వర్మకు శుభాకాంక్షలు తెలిపిన నర్సాపురం నేతలు





**భీమవరం, నరసాపురం,మేజర్‌న్యూస్ :** కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మకు నరసాపురంకు చెందిన రాజకీయ నాయకులు,ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం భీమవరంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో సత్కరించారు. ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జనసేన నాయకులు, తెలుగుదేశంపార్టీ నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,మాజీఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ,జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్ తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# దివ్యాంగుడికి ఆర్థిక సహాయం



**పాలకొల్లు,,మేజర్‌న్యూస్ :** 27వ వార్డుకు చెందిన పసుపు లేటి సూర్యనారాయణ షుగర్ వ్యాధి వలన ఎడమ కాలు తీసేయడంతో వారి కుటుంబ పోషణ లేకుండా పోయింది. విషయం తెలిసి వారి కుటుంబ పోషణకు నిత్యావసర సరుకులు ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి ప్రచార విభాగం ప్రదాన కార్యదర్శి పెచ్చేటి కృష్ణాజి, వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వర రావు,యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్,చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు,సివియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు,రామానుజుల చిన మదు,రాపాక శివకుమార్,హేమలత,కుమారి 27వ వార్డు ఇన్చార్జి ఉప్పేపండుబాబు, బద్దా అంతర్వేది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

## గోడపత్రిక ఆవిష్కరించిన ఆర్డీవో దాసిరాజు



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను ఆర్డీవో దాసిరాజు సోమవారం ఆవిష్కరించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాలపై తల్లులకు అవగాహన కలిగించే కార్యక్రమం మొగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపి ఓ ఊర్మిళ మాట్లాడుతూ తల్లి ప్రసవించిన దగ్గర నుండి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పాలు ఎక్కువ రోజులు ఇవ్వటం వల్ల తల్లి ఆరోగ్యం చెడిపోతుంది అనేది వాస్తవం కాదని, తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పాలు ఇవ్వడం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ , డివిజన్ స్థాయి అధికారులు సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ పద్మావతి, భవాని సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యత పై పోస్టర్ విడుదల



**పెనుమంత్ర, మేజర్ న్యూస్ :** తల్లిపాలతో బిడ్డల ఆరోగ్యానికి రక్షణ ఇవ్వాలని తహసీల్దార్ వై.రవికుమార్ అన్నారు.సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం లో తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పే పోస్టర్స్ విడుదల చేసి, మండల అధికారులు అందరికీ తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు మంచి అనుబంధం ఏర్పడుతుందని,బిడ్డ పుట్టిన అరగంటలో పు తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని దానివల్ల బిడ్డల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది అని, తల్లిపాలను గురించి అవగాహన కల్పించే ప్రయత్నంలో అందరి మద్దతు కోరారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఏ కృష్ణకుమారి, ఎంపీడీవో ఎంఎస్ ప్రభాకరరావు,డిప్యూటీ తహసిల్దార్ ఏలియమ్మ ఈ ఓ.పి.ఆర్.డి వల్లభు రాంబాబు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యల్ ఏసు రాణి,ఏ.పీ.ఎం. పి పద్మ,సూపర్వైజర్లు పి.వరలక్ష్మి ఎస్ వెంకటలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





**– శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ**

**ఇరగవరం మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్ పర్సన్ కారెం బాబురావు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.దళితుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. దళితుల్ని ఉన్నత స్థానాల్లో నిలబెట్టడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన అన్యాయాలు, అక్రమాలవల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యాయని అన్నారు. పింఛన్ పంపిణిలో అవకతవకలకు పాల్పడ్డరన్నారు. గత వై. ఎస్. ఆర్. సి.పి హయాంలో పింఛన్ సంవత్సరాలనికి 250రూపాయిలు పెంచితే ఒకేసారి 4వేలు పింఛన్ ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం సొమ్ము జమ చేశామన్నారు. మహిళలకు సంవత్సరానికి 6గ్యాస్ సిలిండర్లు ఇచ్చిన చరిత్ర టీడీపిదే అన్నారు. డ్వాక్రా రుణాలు, మహిళాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పంచాయతీ నిధులతో పాటు ఇతర శాఖల నిధులు వాడుకున్న జగన్ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటన్నారు. కొత్తపాడు సొసైటీ 1945 స్థాపించి సుదీర్ఘ కాలం పాలించిన కీర్తి శేషులు సుబ్బరాజు ప్రశంస నీయులన్నారు. సొసైటిలో 3.2కోట్ల రూపాయిలు పంట రుణాలు, 3.3కోట్ల సబ్సిడీ రుణాలు, ఒక కోటి రూపాయిలు ఎరువులు, రుణాలు ఇచ్చి మండలంలో విశేష సేవలందిస్తున్నరన్నారు. నూతన పదవిబాధ్యతలు చేపట్టిన కారెం బాబురావు రైతుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలన్నారు. పలు మార్లు ఓటమిపాలైన పార్టీని వీడకుండా పార్టీ అభివృద్ధి కి బాబురావు చేసిన కృషి అభినంద నీయమన్నారు. మరో 15సంవత్సరాలు చంద్రబాబు రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలిస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి,రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక అభివృద్ధి చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ పింఛన్ పథకం ప్రవేశపెట్టిన ఘనత టీడీపీ దే అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక టీడీపీ కే సాధ్యం అన్నారు.కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, టీడీపీ కార్యకర్తలు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# దోమల నివారణ ప్రజల సహకారంతోనే సాధ్యం






**– మలేరియా అధికారి జె గోవిందరావు**

**పెదవేగి,మేజర్ న్యూస్:** దోమలతో బహుపరాక్గా ఉండాలని దోమ కాటు చాలా ప్రమాదకరమని దోమల నిర్మూలన ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్య పడుతుందని ఏలూరు అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు అన్నారు. సోమవారం మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,పెదవేగి ఎస్సి కాలనీలో పర్యటించి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వర్షాలు అధికంగా పడటం వల్ల వర్షపు నీరు ఎక్కడబడితే అక్కడ నిల్వ ఉండటం వల్ల మనకు ఎక్కువగా హానిచేసే డెంగ్యూ దోమ,మలేరియా దోమ మంచినీటి నిల్వ ప్రాంతాల్లో పెరుగుతాయి కాబట్టి ప్రజలు వారాల పైబడి తొట్లలో నీళ్ల ఉంచరాదని డ్రమ్ముల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండరాదని నీటి నిల్వ ప్రాంతాల్లో మూతలు పెట్టుకోవాలని సూచించారు,. ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు, దోమల అరవాలని గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమములో పీహెచ్ఎన్ నాగమణి హెల్త్ సూపర్వైజర్ రమేష్, యామిని హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసం ావు, వేణు, ప్రసాద్, ఆరోగ్య కార్యకర్త పద్మావతి, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించిన భాష్యం విద్యార్థులు





**పెనుగొండ, మేజర్ న్యూస్:** శ్రీ చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల తణుకు పట్టణ మందు "పశ్చిమగోదావరి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో నిర్వహించబడిన అండర్ 14,16,18,20 అనే బాలుర-బాలికల విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలలో తమ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి, అండర్ 14 విభాగంలో ఆచంట మండలం పెనుమంచిలి గ్రామానికి చెందిన మంగిన శివ (8వ తరగతి )60 మీటర్స్ రన్నింగ్ ఫస్ట్ ప్లేస్, లాంగ్ జంప్ థర్డ్ ప్లేస్, బ్యాక్ త్రో షార్ట్ పుట్ ఫస్ట్ ప్లేస్, అండర్ 14 విభాగంలో ఆచంట మండలం పెనుమంచిలి గ్రామానికి చెందిన వీరమల్లు మోహిత్ రామ్ (8వ తరగతి ) 60 మీటర్స్ రన్నింగ్ థర్డ్ ప్లేస్, లాంగ్ జంప్ సెకండ్ ప్లేస్,బ్యాక్ త్రో షార్ట్ పుట్ సెకండ్ ప్లేస్, అండర్ 16 విభాగంలో పోడూరు మండలం పండితవిల్లూరు గ్రామానికి చెందిన జక్కంశెట్టి లోకేశ్వర దుర్గాప్రసాద్ (10వ తరగతి) లాంగ్ జంప్ థర్డ్ ప్లేస్ కైవసం చేసుకున్నారని పెనుగొండ భాష్యం ప్రిన్సిపల్ ఎన్.వి.అప్పారావు తెలియజేశారు. ఈ పోటీలలో విజయం సాధించిన తమ విద్యార్థులు ఆగస్టు 9 నుండి 11 వరకు బాపట్ల జిల్లా చీరాలలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్లో పాల్గొంటారని తెలిపారు.అనంతరం విజేతలైన విద్యార్థులను అందుకు వారికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు యదవల్లి రవికుమార్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ ఏ.శ్రీమన్నారాయణ రెడ్డి,చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓరియంటల్ విద్యార్థులకు యూనిఫామ్,బ్యాగ్లు,బెల్టులు,బుక్స్ అందజేత



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఓరియంటల్ హైస్కూలు నందు 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు యూనిఫామ్స్, బ్యాగ్స్, బెల్టులు రూ 5 లక్షల 44 వేలు విరాళాన్ని హైదరాబాద్ వాస్తవ్యులు కందాద శ్రీనివాసాచారి అందించారు. అలాగే మల్లిన శేషగిరిరావు బుక్స్ నిమిత్తం రూ.1లక్ష65 వేల118లు విరాళంగా ఇచ్చారు. విద్యార్థులకు ఆలయ ఎన్ వి సత్య నారాయణ మూర్తి చేతుల మీదగా అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దేవస్థానం సిబ్బంది, పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండ డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతిలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్. సుభాషిణి తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారు అర్హులని తెలిపారు.ఓసీ-1,ఎస్టీ-2,ఎస్సీ-3,బీసీ-1,బీసీసి-4సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు 9490613353,8555843214 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## నిత్య అన్నదాన ట్రస్ట్కు రూ.1లక్ష విరాళం



**ద్వారకతిరుమల,మేజర్న్యూస్:** శ్రీ ఒకుల మాత నిత్య అన్నదాన ట్రస్ట్ కు విజయవాడ వాస్తవ్యులు మాలంపాటి రామకృష్ణయ్య ఒక లక్ష విరాళం సమర్పించారు.ముందుగా కుటుంబ సమేతంగా స్వామిఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.అనంతరం ఆలయ ఆఫీసులో నిత్యాన్నదాన ట్రస్ట్కు రూ.1లక్ష విరాళాన్ని సమర్పించారు. దాతకు ఆలయ ఏఈఓ నటరాజారావు స్వామివారి ప్రసాదాలను బాండ్ పత్రాలను అందించి అభినందనలు తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జర్నలిస్టు డిమాండ్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్డీ జబీర్, వైవీహరీష్ ఆధ్వర్యంలో జర్నలిస్టు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్కి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. మీ సమస్యలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు.

ఈ కార్యక్ర మంలో,జిల్లా ఉపాధ్యక్షులు కే సోమశేఖర్, సీనియర్ నాయకులు ఎస్ కే బాబ్జి, మిల్టన్ ప్రతాప్, జర్నలిస్టులు జయరాం,సజ్జి,సిహెచ్ ప్రతాప్,నాగేశ్వరరావు ఎస్.కె అఖిల్,దండే దొరబాబు, కళ్యాణ్, సత్య నారాయణ, శ్రీనివాస్,సతీష్, సిహెచ్ శ్రీనివాస్,సన్నీ, మౌనిక, నవీన్, కే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నితిన్ గడ్కరీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కేంద్ర మంత్రి వర్మ






## – ఎన్ హెచ్ 165కు 2500 కోట్లు మంజూరు

**భీమవరం,మేజర్ న్యూస్ :** ప్రజాప్రతినిధిగా తన పదవీకాలంలో నర్సాపురం పార్లమెంట్ పరిధిలో చిరస్మనీయంగా ప్రజలు గుర్తుపెట్టుకునే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఎన్హెచ్ 165 గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టుకు 2500 కోట్లు మంజూరు చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి నరసాపురం ప్రాంత ప్రజల తరఫున ఆయన చిత్రపటానికి శ్రీనివాస వర్మ పాలాభిషేకం చేశారు. సోమవారం భీమవరంలోని కెఎస్ రాజు ఫంక్షన్ హాల్లో జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో నర్సాపురం లోక్సభ అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో తనకు ఆర్థికంగా బలం లేదని బలహీన అభ్యర్థి అని కొందరు అసత్య ప్రచారం చేసిన తనకు బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకత్వంతో పాటు టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అండగా నిలిచి ప్రోత్సహించాలన్నారు. ఎన్డీఏ కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తల కృషి,ప్రజల ఆశీర్వాదంతో రికార్డ్ స్థాయి భారీ మెజార్టీతో తాను ఎన్నికల్లో గెలుపొందానన్నారు.ప్రతి పుట్టినరోజు ఒక వేడుకగా చేసుకునే కంటే తాము పుట్టి దేశానికి, సమాజానికి ఏమి చేశామనేదే చాలా ముఖ్యం అనేది తన అభిప్రాయం అని శ్రీనివాస వర్మ అన్నారు. నరసాపురం పార్లమెంట్ ఏర్పడిన తర్వాత 1952 ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఏ అభ్యర్థికి రాని మెజార్టీతో ప్రజలు తనను గెలిపించారని వారి రుణం తీర్చుకోవడానికి ప్రతి నిత్యం చిత్తశుద్ధితో పనిచేయటమే తన ధ్యేయం అని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.కొత్త ఆకివీడు – దిగమర్రు వయా భీమవరం బైపాస్ 165 గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరలో ప్రారంభం గత 15 సంవత్సరాలుగా కోర్టు కేసులు, టెక్నికల్ సమస్యలతోపాటు కొందరు రాజకీయ నాయకులు స్థానిక రైతులను ప్రోత్సహించి రెచ్చగొట్టడంతో ఎన్హెచ్ 165 పనులు ముందుకు సాగకుండా నిలిచిపోయాయన్నారు. స్థానిక ప్రజలకు కలగా మిగిలిన ఆకివీడు– దిగమర్రు వయా భీమవరం బైపాస్ రోడ్డు నిర్మాణ ప్రాజెక్ట్ పనులను తాను ఎంపీగా గెలుపొందిన తర్వాత తిరిగి పట్టాలెక్కిచ్చేందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తాను చేసిన విజ్ఞప్తికి ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈనెల రెండో తేదీన మంగళగిరిలో జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి 45 కిలోమీటర్ల కొత్త గ్రీన్ ఫీల్డ్ నాలుగు లైన్ల 165 జాతీయ రహదారి నిర్మాణానికి 2500 కోట్ల రూపాయలు వర్మ జీ విజ్ఞప్తితో మంజూరు చేసినట్లు ప్రకటించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆయన పేర్కొన్నారు.

**– భీమవరం –** తాడేపల్లిగూడెం కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవేకి త్వరలో డిపిఆర్ – లోసరి నుండి పిప్పర వరకు సిఆర్ఎఫ్ నిధుల కింద 100 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణంతోపాటు తాడేపల్లిగూడెం నుండి భీమవరం కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించడానికి ప్రతిపాదనలు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు. త్వరలోనే డిపిఆర్ సిద్ధం చేసి అనుమతులు సాధిస్తానని ఆయన తెలిపారు.

**– రైల్వే క్రాసింగ్ సమస్య పరిష్కారాన్ని కృషి –**రైల్వే క్రాసింగ్ల వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని తాడేపల్లిగూడెం నియోజకవర్గం పరిధిలో నాలుగు ఫ్లైఓవర్లు మంజూరు చేయించానని వాటికిత్వరలోనే టెండర్లు పిలిచేవిధంగా ఆదేశాలు ఇచ్చినట్లు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు.భీమవరం పట్టణంలో కోడపల్లి రోడ్డు, బైపాస్ రోడ్డు, కాస్మో క్లబ్ రోడ్డులో ఉన్న రైల్వే క్రాసింగ్ల వద్ద కొద్ది నెలలోనే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేస్తామని శ్రీనివాస్వర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ,బిజెపి నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు కలిదిండి వినోద్ వర్మ,తోట గంగరాజు,బిజెపి సీనియర్ నాయకురాలు శరణాల మారుతీ రాణి,జిల్లా ఉపాధ్యక్షులు కాగిత సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన 'దేశం' నేత నాయుడు



**అమెరికా /భీమవరం/నరసాపురం,మేజర్ న్యూస్:** కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పుట్టినరోజు సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. నాయుడు స్థానికంగా లేకపోవడం వల్ల కేంద్ర మంత్రి తో ఫోన్లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.నాయుడు తరఫున ఆయన వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడు ఆధ్వర్యంలో భీమవరంలోని కేంద్ర మంత్రి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మల్లాడి మూర్తి, ముత్యం, గుడాల నాని తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# ఛాంబర్స్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం




**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** స్థానిక బిఆర్ఆర్ , జీకేఆర్ ఛాంబర్స్ డిగ్రీ పీజీ కళాశాలలో సోమవారం ఘనంగా అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథి విచ్చేసిన కోటక్ మహేంద్ర బ్యాంక్ పాలకొల్లు బ్రాంచ్ మేనేజర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు గ్లోబలైజేషన్ మార్కెట్లో వాణిజ్య ,మేనేజ్మెంట్ విద్యార్థులకు ప్రపంచమే హద్దుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగి ఉన్నవని, పారిశ్రామీకరణకు సమానంగా వాణిజ్యశాస్త్రం అభివృద్ధి చెందుతుందుతూ వచ్చి నేడు ఈ – కామర్స్,ఈ –బ్యాంకింగ్ లాంటి ఆధునిక రూపం దాల్చినదని తెలిపారు. కళాశాల సెక్రటరీ కే.వి .సీతారామరాజు మాట్లాడుతూ మార్కెట్లో డైనమిక్ బహుళ జాతి సంస్థల ప్రవేశాలు, వాణిజ్య చట్టం,ఎంఎస్ఎంఎల్ నిర్వహణ ఎంటర్ప్యూనర్ షిప్, లీడర్షిప్ స్కిల్స్ మార్కెటింగ్ స్కిల్స్ , డిజిటలైజ్ మార్కెటింగ్ ,అంతర్జాతీయ వాణిజ్య సంస్కృతి లాంటి అంశాలలో విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు అకాడమిక్స్తో పాటుగా క్యాలెండర్లో నిర్దేశించిన వివిధ రోజుల ప్రాముఖ్యతలను విద్యార్థులకు తెలియజేస్తునట్లు తెలిపారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాయి శ్రీనివాస్ ని సత్కరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రెటరీ కేవీ సీతారామరాజు,అకాడమీకు అడ్వైజర్ డాక్టర్ ఎబిఎస్ మూర్తి , గవర్నమెంట్ బాడీ మెంబర్ నాళం శ్రీనివాస గుప్తా ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె .నరసింహారావు,కళాశాల కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టాఫ్ రాధా మాధవి,శిరీష,సత్యవేణి, ప్రసన్న నాగదేవి, ఉషశ్రీ రవికృష్ణ , పూజ తదితరులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

# ఎమ్మెల్యే బొలిశెట్టితో జడ్పి చైర్ పర్సన్ పద్మశ్రీ ప్రసాద్ భేటీ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ని సోమవారం వారి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ కలుసుకున్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న పనుల పురోగతి,రానున్న వర్షాకాలానికి సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు,రహదారి మౌలిక సదుపాయాలు, పాఠశాలలు,ఆరోగ్య సేవల అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ఘంటా పద్మశ్రీ ప్రభుత్వ చీఫ్ విప్ని కోరారు.

# రూ,10 లక్షల విలువైన చేతి వృత్తి పనిముట్లు అందజేసిన కొలుసు నితిన్ కృష్ణ

**– తండ్రి మంత్రి పార్ధసారధి స్పూర్తితో బంగారు కుటుంబాలకు చేయూత**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో ఆయన ఆలోసనతో రూపొందుకున్న పి4,పూర్ టూ రిచ్ లక్ష్యాన్ని సోమవారం మండలం పరిధి అమ్మవారి గూడెం గ్రామంలో సోమవారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి తనయుడు,నితిన్ సాయికృష్ణ కన్స్ట్రక్షన్స్ అధినేత కొలుసు నితిన్ కృష్ణ నెరవేర్చారు. తెలుగుదేశం యువనేత కొలుసు నితిన్ కృష్ణ గత నెల ఆగిరిపల్లి మండలంలో బంగారు కుటుంబాలను ఇంటింటికి వెళ్లి వారి యోగ క్షేమాలు,వారి అవసరాలను తెలుసుకొని సోమవారం నితిన్ కృష్ణ మాట నెరవేర్చుకొని 10 మంది బంగారు కుటుంబాలకుసుమారు రూ.10లక్షల విలువైన 6 పాడి పశువులు,2 తోపుడు బండ్లు,1 సైకిల్,1 కుట్టు మిషను అందజేసీ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నితిన్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముక్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో నాన్న స్పూర్తితో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు.పేదవారి కళ్లల్లో ఆనందం,వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత ఇవ్వడం కోసం నా వంతు సహాయం చేయడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సీఈవో శ్రీహరి,ఎంపీడీవో బి భార్గవి, తహసిల్దార్ పిఎన్వి ప్రసాద్, గ్రామ సర్పంచ్ జలసూత్రం ఏడుకొండలరావు, మండల టిడిపి అధ్యక్షులు నక్కనబోయిన వేణు, మండల ప్రధాన కార్య దర్శి కొల్లిపర సాంబశివరావు, నాయకులు నెరుసు సతీష్,ఎస్ ఎస్ బాబు, ఆరేపల్లి శ్రీనివాసరావు, బత్తుల మాధవరావు, చౌటపల్లి విక్టర్ బాబు, పామర్తి నరసింహారావు, వీరబత్తిన జోషి బాబు, బెక్కం వెంకట శ్రీనివాసరావు, మాదాల సత్య కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ విద్యార్థుల ఆందోళన



**నరసాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఆందోళనకు దిగారు. ప్రిన్సిపాల్ విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నారని, ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు అంటూ గేటు దగ్గరవుండి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ, పట్టణ ఎస్ఐలు ముత్యాలరావు, జయలక్ష్మి, సిఐటియు నాయకులు ముచ్చర్ల త్రిమూర్తులు స్కూలు దగ్గరకు వచ్చి విషయాలను ఆరా తీశారు. అనంతరం ప్రిన్సిపాల్ తో క్షమాపణ చెప్పించారు. ఇటువంటి పరిస్థితులు అమరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్కూలు యాజమాన్యానికి అధికారులు తెలపడంతో సమస్య సద్దుమణిగింది.